ప్రజాశక్తి
మంగళవారం 8 ఏప్రిల్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



గ్యాస్ ధరలు తగ్గించండి..
సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.ప్రజలు ఈ పాటికే నిత్యావసర ధరలతో కొనుగోలు శక్తి లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి సమయంలో కేంద్ర ప్రభుత్వం గృహ వినియోగదారుల గ్యాస్, ఉజ్వల సిలిండర్లపై రూ.50లు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం సరైంది కాదన్నారు. ప్రజలపై భారాలు తగ్గించాల్సిందిపోయి కేంద్రం భారాలు మోపడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ నిర్ణయం దీపం పథకం తీసుకుంటున్న జిల్లాలోని 90వేల మహిళలపై పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ ధరలు తగ్గించకుంటే సిపిఎం తరపున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.


మూలం రమేష్,
సిపిఎం జిల్లా కార్యదర్శి

పేదల పల్లెలు, వాడల్లో కడగళ్లు..!

మౌలిక సదుపాయాలు కరువు - ఇంటి పట్టాలకు పరపతి లేదు..

ప్రభుత్వాలు మారుతున్నా పేద ప్రజల కష్టాలు, కన్నీళ్లు మారడం లేదు. కడగళ్లు తీరడం లేదు. ఇటీవల సిపిఎం ప్రజా చైతన్య యాత్రల పేరుతో ప్రజల మధ్యకు వెళ్లినప్పుడు అనేక రకాల ఇబ్బందులు నాయకులు దృష్టికి తీసుకొచ్చారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసే ఆపార్టీ , ప్రజల తరపు మరోసారి పోరాటానికి సిద్ధమవుతోంది. పేదలకు ఇళ్లు, ఇంటి పట్టాలిచ్చినా సంవత్సరాలు గడుస్తున్నా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించలేదు. మంచినీరు, రేషన్‌కార్డులు, డ్రైయినేజీ, ఇంటి పన్నులు, కరెంట్ బిల్లులు ఇలా అనేక సమస్యలతో పేదలు ఇబ్బందులు పడుతున్నారు. సిపిఎం పోరాట ఫలితంగా అనేక సదుపాయాలు సాధించుకున్న పేదలు వాటిని నిలబెట్టుకోడానికి మరోసారి పోరాటం చేయాల్సి వస్తుంది..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పేద, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వ విధానాలు, ధరలు, పన్నులు, మౌలిక సదుపాయాల కోసం నిరంతరం ఆందోళన చెందుతున్నారు. సిపిఎం నిర్వహించిన పోరాట ఫలితంగా నెల్లూరు నగరంలో 20 వేల మంది సొంత ఇంటి కల నెరవేర్చుకున్నారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, డ్రెయినేజీలు, దోమలు వంటి సమస్యలతో సతమతమవుతున్నారు. గత నెల 8 నుంచి 21 వరకు నెల్లూరు నగరంతోపాటు, జిల్లా వ్యాపితంగా సిపిఎం ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించింది. అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి గత నెల 29న నెల్లూరు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. నాయకులు ప్రజల మధ్యకు వెళ్లినప్పుడు ప్రధానంగా కార్పొరేషన్ అధికారులు పన్నుల వసూళ్ల కోసం పెద్ద ఎత్తున వత్తిడి చేస్తున్నట్లు తెలిసింది. పన్నులు చేతిలో పెట్టి వెంటనే చెల్లించాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఒక వేళ పన్నులు చెల్లించకుంటే విద్యుత్ అధికారులతో కలిసి ఇంటికి కరెంట్ కట్ చేస్తామని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇది అధికారపార్టీకి ఇబ్బందిగా మారినా నాయకులు, అధికారులు మాత్రం తమ తీరు మార్చుకోవడం లేదు. నగరంలోని హరనాథపురం, కోటమిట్ట, గాంధీనగర్, జ్యోతినగర్, వెంకటేశ్వరపురం తోపాటు నగరంలోని అనేక ప్రాంతాల్లో ఈ పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇటీవల పన్నులు చెల్లిస్తే యాభై శాతం రాయితీ ఇస్తామని ప్రకటిం చింది. ప్రజల నుంచి నిరసన రావడంతో అది , కారులు నిర్ణయం తీసుకున్నారు. పింఛన్ల కోసం ఇప్పటికీ అర్హులు అధికారుల చుట్టూ తిరుగు తున్నారు, కొత్తవి రాయడం లేదు. అన్‌లైన్ కావడంలేదు. నగరంలోని అనేక ప్రాంతాల్లో రోడ్లు ఏర్పాట్లు చేశారు. డ్రెయినేజీ నిర్మాణం చేయలేదు. చెత్త , మురుగునీరు, కాలువలు లేకపోవడం వంటివి నాయకుల దృష్టికి వచ్చాయి. వైసిపి ప్రభుత్వం హయాంలో నారాయణ మెడికల్ కాలేజీ వద్ద జగన్ కాలనీ ఏర్పాటు చేశారు. రోడ్లు, డ్రెయినేజీ, వీధి దీపాలు, ఏ ఒక్క వసతి ఇక్కడ ప్రజలకు లేవు. వర్షం వస్తే, నీళ్లలో ఉండాల్సిందే. దోమలు, గుంతల్లో నడక ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులను నాయకులు దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం దృష్టిపెడితే ఇక్కడ రోడ్లు, వీధి దీపాలు, డ్రెయినేజీ ఏర్పాటు పెద్ద కష్టం కాదు. పాలకులు పట్టించుకోవడం లేదు. నెల్లూరు నగరంలోని అనేక ప్రాంతాల్లో పేదలకు ఇంటి స్థలాలిచ్చారు. సంవత్సరాలు గడినా ఇప్పటికీ ఆ పట్టాలు పరపతి రాలేదు. రిజిస్ట్రేషన్ కావడం లేదు. ఎన్‌టిఆర్ నగర్, బాలాజీ నగర్, వెంకటేశ్వరపురం తదితర ప్రాంతాలతో పాటు అనేక ప్రాంతాల్లో ఈ సమస్య వెంటాడుతోంది. నగరంలో ఏ ప్రాంతంలోనూ సురక్షిత మంచి నీటి సదుపాయం లేదు. దోమలు నివారణ ప్రశ్నార్థకంగా మారింది. గత ప్రభుత్వంలోనూ అవే సమస్యలు, ఇప్పుడు అవే వెంటాడుతున్నాయి. నగరంలోని 53,54 డివిజన్‌లో సుమారు లక్ష మంది ప్రజలు నివాసం ఉంటున్నారు. బ్యాంక్ అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంక్‌కు వెళ్లి రావాలంటే కనీసం రూ.80 ఖర్చు చేస్తున్నారు. జిల్లా వ్యాపితంగా సాగు,తాగునీరు, రైతులకు మద్దతు ధర, రామా యపట్నం పోర్టు వంటి కీలక సమస్యల తోపాటు, మౌలిక సదుపాయాలు మంచినీరు, రోడ్లు, వీధి దీపాలు, డ్రెయినేజీ, దోమలు వంటి సమస్యలు జిల్లా, నగర ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. పాలకుల మాటలు కట్టిపెట్టి, ప్రజల కష్టాలు తీర్చాలని కోరుతున్నారు. ఇందుకోసం సిపిఎంతో కలిసి ప్రజలు ముందుకు సాగనున్నారు.


నగరంలో మంచినీటి కాలువలు మురికి కాలువగా మారిన దృశ్యం

రేపటికి 'కాకాణి' తీర్పు వాయిదా

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

మాజీమంత్రి వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై తీర్పును రేపటికి వాయిదా వేశారు. అక్రమ మైనింగ్ కేసులో బెయిల్ కోసం కాకాణి తరపున లాయర్ పది రోజుల నుంచి ప్రయత్నాలు చేస్తున్నారు. సోమవారం కేసు కు సంబంధించి వాదోపవాదాలు జరగగా తీర్పును బుధవారం వెల్లడిస్తామని న్యాయమూర్తి ప్రకటిం చినట్లు తెలిసింది. బెయిల్ పిటిషన్ పై వాదోప వాదాల్లో ఇప్పటికీ నాలుగు దపాలు జరిగి తీర్పు వాయిదా పడింది. బెయిల్ మంజూరు కాకపోవడంతో కాకాణి అందుబాటులో లేకుండా పోయారు. పోలీసులు హాజరుకావాలని మూడుసార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ ఆయన నుంచి ఎలాంటి స్పందన కనిపిం చలేదు. బుధవారం కోర్టు వెల్లడించే తుది నిర్ణయంపై కాకాణి కేసు వ్యవహారం ఆధారపడి ఉంది.

ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో ఆరోగ్య సమస్యలు

నెల్లూరు : ఇ-వ్యర్థాల అనర్థాలను తెలుసుకుని మనఇ ఇంట్లో పని ప్రదేశంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తొలగించుకోకపోతే తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో పాటు పర్యావరణానికి హాని కలిగిస్తాయని జిల్లా రెవెన్యు అధికారి జె ఉదయ భాస్కర్‌రావు తెలిపారు. సోమ వారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఇ-వ్యర్థాలు తొలగింపుపై ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ ఈ వెంకట రమణతో కలిసి డి ఆర్ ఓ వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు . డిఆర్ఓ మాట్లాడుతూ, ఇ-వ్యర్థాలు సీసం, పాదరసం, కాడ్మియం, ఆర్సెనిక్ వంటి ప్రమాదకర పదార్థాలను కలిగి ఉంటాయన్నారు. సాంకేతికత వేగంగా అభివద్ధి చెందడంతో, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు (ఈ-వేస్ట్) పర్యావరణానికి పెద్ద సవాలుగా మారాయన్నారు. మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, టెలివిజన్‌లు, బ్యాటరీలతో సహా మిలియన్ల కొద్దీ పాడైపోయిన ఎలక్ట్రానిక్ పరికరాలను పారవేయకపోతే కాలుష్యానికి దోహదం చేస్తాయన్నారుపాత ఎలక్ట్రానిక్ వస్తువులను పునర్వినియోగం చేసేలా అధీకత ఇ-వ్యర్థాల రీసైక్లింగ్ కేంద్రాలకు తరలించాలన్నారు.

చక్కెర ఫ్యాక్టరీ సమస్య పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు

కోవూరు చక్కెర కర్మాగారం సమస్య పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దష్టి పెట్టిందని కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చెప్పారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో చక్కెర కర్మాగారం రైతులు, కార్మికులు, షేర్ హోల్డర్లతో ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కలెక్టర్ ఆనంద్ సమావేశం నిర్వహించారు. రైతులు, కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు, సుగర్ ఫ్యాక్టరీ భూములను ఎపిఐఐసికి అప్పగించి పరిశ్రమల ఏర్పాటు చేయడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన మొదల్కెన అంశాలపై ప్రాథమికంగా చర్చించారు. ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ప్రభుత్వం కోవూరు చక్కెర కర్మాగారం సమస్య పరిష్కారంపై దష్టిపెట్టిందన్నారు. రైతులు, కార్మికులు ఆలోచించి ప్రభుత్వానికి సహకారం అందించాలన్నారు. అనంతరం కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ కోవూరు చక్కెర కర్మాగారం విషయమై ఇటీవల తాను అసెంబ్లీలో ప్రస్తావించి సీఎం దష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.కలెక్టర్ల కాన్ఫరెన్సులో కలెక్టర్ ఈ విషయమై సీఎంకు వివరించగా, సానుకూలంగా స్పందించి షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు బకాయిలు చెల్లించేందుకు ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. అసిస్టెంట్ కమిషనర్ షుగర్ కేన్ జాన్ విక్టర్, రైతు సంఘాల నాయకులు శ్రీనివాసులు, శ్రీరాములు, సిఐటియు నాయకులు టివివి ప్రసాద్, షుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం అధ్యక్షులు నారాయణ, షేర్ హోల్డర్లు, ఉన్నారు.

షేర్ హోల్డర్లు, రైతులతో చర్చిస్తున్న కలెక్టర్ ఆనంద్, ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

మాతా శిశు మరణాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ప్రజల సమిష్టి కృషితో జిల్లాలో మాతా శిశు మరణాలను నివారించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టరు వి.సుజాత పిలుపు నిచ్చారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ పిలుపు మేరకు ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నగరంలోని ఎన్‌బిటి కాలనీలో ర్యాలీ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ర్యాలీని డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టరు వి.సుజాత జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'ఆరోగ్యకరమైన ప్రారంభాలు.. ఆశాజనకమైన భవిష్యత్తు అన్న నినాదంతో ప్రతి ఒక్కరు అడుగు ముందుకు వేయాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో కాన్పులు ప్రోత్సహించాల్సి ఉందన్నారు. డిఐఒ డాక్టరు ఎ.ఉమామహేశ్వరి, డిఎంఓ ఇ.హుస్సేనమ్మ, డెమో కనకరత్నం, డిపిహెచ్ఎన్ఓ జి.మంజుల, యుపిహెచ్‌సి డాక్టరు పి.రీణా భారతి, డాక్టరు కుసుమకిరణ్, హెల్త్ సూపర్‌వైజర్లు జయలక్ష్మి, రమణి, కమ్యూనిటీ ఆర్గనైజర్ కె.వెంకటేశ్వర్లు, పిఎంపి అధ్యక్షులు శాఖమూరి వేణుగోపాల్, సెక్రటరీ గోరంట్ల శేషయ్య, రిచ్, దుర్గ నర్సింగ్ స్కూల్ విద్యార్థులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఓ

పన్ను వసూళ్లు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లో తాగునీటి కుళాయి కనెక్షన్లను క్రమబద్ధీకరించి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరిరావు ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులతో వారాంతపు సమీక్షను సోమవారం నిర్వహించారు. ఈ ఈ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని గహాలకు తాగునీటి కనెక్షన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పబ్లిక్ హెల్త్ ఈ.ఈ. గిరిధర్,నగరపాలక సంస్థ ఈ.ఈ.లు శ్రీనివాసరావు, డి.ఈ లు రఘురాం, ప్రసాద్, సుధేష్ణ, ఎ.ఈ.లు, వార్డు సచివాలయనిటీస్ కార్యదర్శులు, ఫిట్టర్లు పాల్గొన్నారు.

ఆక్రమణలను తొలగించండి..

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని ప్రధాన రోడ్లను ఆక్రమించి ఏర్పాటు చేసుకున్న దుకాణాలు, ఇతర నిర్మాణాలను స్వచ్ఛందంగా ఎవరికి వారే తొలగించాలని లేదంటే పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో విస్తరణ పనుల్లో వాటిని తొలగించి వేస్తామని కమిషనర్ సూర్య తేజ సూచించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 28వ డివిజన్ జర్నలిస్టు కాలనీ, కేశవులు నగర్, వేదయపాలెం కూడలి, మహాత్మా గాంధీ నగర్ రోడ్డు తదితర ప్రాంతాలలో కమిషనర్ సోమవారం పర్యటించారు.కమిషనర్ మాట్లాడుతూ జి.ఎన్.టి రోడ్డు, పొదలకూరు రోడ్డు, మినీ బైపాస్ రోడ్లలో కొన్ని ప్రాంతాలలో రోడ్లు కుదింపుకు గురై, ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు అంతరాయంగా ఉన్న కొన్ని ప్రాంతాలను గుర్తించామని తెలిపారు.. జర్నలిస్టు కాలనీలోని ప్రజాపార్కులో అవసరమైన జిమ్ ఎక్విప్మెంట్ ను అతి త్వరలో అందజేస్తామని నిర్వాహకులకు కమిషనర్ తెలిపారు. పార్కు నిర్వహణ అత్యంత ఆదర్శనీయంగా ఉందని నిర్వాహకులను కమిషనర్ అభినందించారు. ఆయన వెంట స్థానిక ప్రజా ప్రతినిధి చెక్కా సాయి సునీల్, నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఈ. ఈ. వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్, హార్టికల్చర్ ప్రదీప్ కుమార్,శేషగిరిరావు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పురపాలకసంఘం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదులు,డయల్ యువర్ కమీషనరు కార్యక్రమం ద్వారా 4 ఆర్జీలు వచ్చినట్టు మునిసిపల్ కమీషనరు కె. అనుష తెలిపారు. అందరు సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు. ప్రతి సోమవారం కందుకూరు పురపాల కసంఘము కార్యాలయము కమీషనర్ చాంబర్‌లో జరిగే ప్రజా పిర్యాదుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్ కమీషనరు కె. అనూష పట్టణ ప్రజలకు తెలియజేశారు. పురపాలకసంఘ పారిశుధ్య , ఇతర సమస్యలు కోసం కార్యాలయ నెం: 9177700267నకు ఫోన్ ద్వారా తెలపవచ్చున్నారు.

కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-కందుకూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య భివద్ధి సంస్థ, కందుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వారిచే ఏర్పడిన స్కిల్ హబ్ సెంటర్‌లో పదోతరగి, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్ చేసిన విద్యార్థులకు మూడు నెలలు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ షేక్ రియాజుద్దీన్ తెలిపారు. ఈనెల 10వ తేదీ నుండి కొత్తగా బ్యాచులు ప్రారంభం చేస్తున్నామన్నారు. ప్రస్తుతం వీటికి దరఖాస్తు స్వీకరిస్తున్నామన్నారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ రియా జుద్దీన్ తెలిపారు. 9848050543,2. 9381455688 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఎంఎల్ఎ విజయ్‌కుమార్‌ను కలిసిన మోషే

ప్రజాశక్తి-కందుకూరు : ప్రకాశం జిలా, సంత నూతలపాడు నియోజకవర్గం టిడిపి ఎంఎల్ఎ బి ఎన్ విజయ్ కుమార్‌ని ఒంగోలు నగరంలోని ముంగమూరు రోడ్డులో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమ వారం నెల్లూరు పార్ల మెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే కలిశారు. మర్యాద పూర్వ కంగానే ఆయన ఎం ఎల్ఎతో భేటీ అయ్యారు.

ఎంఎల్ఎ విజయ్‌కుమార్‌ను కలిసిన టిడిపి నాయకులు మోషే

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, డ్వామా పీడీ గంగాభవాని, డిపిఒ శ్రీధర్‌రెడ్డి, జడ్పీ సిఇవో విద్యారమ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 583 అర్జీలను ప్రజలు అందజేశారు. పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆనంద్‌కు సమస్యలు చెప్పుకుంటున్న ప్రజలు

ఎస్‌పి కార్యాలయంలో..

స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో వంద ఫిర్యాదులు స్వీకరించామని ఎస్‌పి జి.కృష్ణకాంత్ పేర్కొన్నారు. సోమవారం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొనిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య , నగర డిఎస్‌పి పి. సింధు ప్రియ, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలి

తరగతి గదులను ప్రారంభిస్తున్న విశ్రాంత ప్రిన్సిపల్

ప్రజాశక్తి - లింగసముద్రం

ప్రభుత్వ పాఠశాలలు అభివద్ధి చెందాలంటే దాతల సహకారం ఎంతో అవసరమని విశ్రాంత ప్రిన్సిపాల్,పాఠశాల పూర్వ విద్యార్థి కొట్టే వెంకటాచార్యులు అన్నారు. సోమవారం స్థానిక కమిసెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కీ.శే. పిడుగు కోనయ్య - కోనమ్మ 1966 సంవత్సరంలో పాఠశాలలో ఏర్పాటుచేసిన తరగతి గదులు శిథిలావస్థకు చేరడంతో వారి మునిమనవళ్లు పిడుగు రాజా, రంగారావు, నాగరాజు నాయుడు,అనిల్ కుమార్‌లు ప్రధానోపాధ్యాయులు మాధవరావు, ఉపాధ్యాయులు తరగతు గదులు గురించి వివరించడంతో వెంటనే స్పందించిన వారు తరగతి గదులను మరమ్మత్తులు చేయించి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నిర్మాణం చేపట్టారు. తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వెంకటాచార్యులు మాట్లాడుతూ జంగారెడ్డి పాలెం గ్రామానికి చెందిన తాను ఇదే పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు చదువు కొని ప్రిన్సిపల్ గా రిటైర్డ్ అయ్యానని చెప్పారు. విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాన్ని పెట్టుకొని చదివినప్పుడే వారు అనుకున్న స్థాయికి ఎదుగుతారని సూచించారు. పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులందరూ పాఠశాల అభివద్ధికి సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పిడుగు కోనయ్య కోనమ్మ 1966లో నిర్మించిన రూములు తిరిగి మరమ్మతులు చేయించి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా వారి ముని మనవళ్లు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. తొలుత పూజా కార్యక్రమంతో ప్రారంభించారు.ఈ సందర్భంగా తరగతి గదులను మరమ్మతులు చేయించిన దాతలను ఉపాధ్యాయ బందం ఘనంగా సన్మానించారు. ఎంఈఓ-2 శివకుమార్,మొగిలిచర్ల ప్రధానోపాధ్యాయులు కె. సూర్య ప్రకాశరావు,పిడుగు కోనయ్య మనవడు పిడుగు ఓబులు,కొట్టే నారాయణ, కొట్టే బాలాజీ రావు,కొట్టే ఓజ్జలయ్య,మాజీ సర్పంచ్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, పాఠశాల కమిటీ చైర్మన్ దగ్గు రవి,ఉపాధ్యాయులు,పిడుగు కోనయ్య కుటుంబ సభ్యులు,గ్రామస్తులు ఉన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న దశ్యం

ఆరోగ్యానికి ప్రాధాన్యత

ప్రజాశక్తి-నెల్లూరు

తల్లి ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ పసుపులేటి వసుమతి పేర్కొన్నారు. సోమవారం, నెహ్రూ యువకేంద్ర నెల్లూరు, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పి ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) సంయుక్త ఆధ్వర్యంలో చైతన్యపురిలోని రిచ్ నర్సింగ్ కాలేజీ నందు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాలీ, అవగాహన సదస్సును డాక్టర్ పి.వసుమతి ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం యొక్క 2025 థీమ్ "ఆరోగ్యకరమైన ప్రారంభం-ఆశాజనక భవిష్యత్తు" ఈ థీమ్ తల్లులు, నవజాత శిశువులఆరోగ్యం మరియు మనుగడను మెరుగుపరచడంపై దష్టి పెడుతుందన్నారు. అనంతరం డాక్టర్ వసుమతిని నర్సింగ్ కాలేజీ సిబ్బంది, పీ.హెచ్.పీ నాయకులు శాలువతో ఘనంగా సన్మానించారు. జిల్లా పి. హెచ్.పి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, నర్సింగ్ కాలేజీ కరస్పాండెంట్ దుర్గారెడ్డి, పీ. హెచ్.పీ జిల్లా నాయ కులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీని వాసులు, ఎన్ వై కే కోఆర్డినేటర్ కవిత పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం

మెడికవర్‌లో

అన్నింటికంటే ఆరోగ్యమే ముఖ్యమని, ఎవ్వరైనా ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే ఆరోగ్యంగా ఉంటేనే అది సాధ్యపడుతుందని మెడికవర్ హాస్పిటల్ అన్నీ విభాగాల సీనియర్ వైద్యులు పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మెడికవర్ లో వారు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల వైద్యులు ఆరోగ్య అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సహజ సిద్ధమైన జీవన శైలిని అవలంభిస్తే మనిషి ఎలాంటి అనారోగ్యాలకు గురి కాకుండా ఉంటారన్నారు. మెడికవర్ హాస్పిటల్ లో అతి తక్కువ ఫీజులతోనే ఫుల్ బాడీ హెల్త్ చెకప్ చేస్తున్నట్లు ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు పిలుపునిచ్చారు.

చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు : వేసవి జాగ్రత్త చర్యల్లో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగర వ్యాప్తంగా 13 ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూర్య తేజ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ సూర్య తేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవి కాలం తీవ్రమైన ఉష్ణోగ్రతలను దష్టిలో ఉంచుకుని ప్రజలంతా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ. శేషగిరిరావు, రహంతు జానీ, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, మేనేజర్ ఇనాయతుల్లా ఉన్నారు.

నియామక పత్రాలు అందజేస్తున్న దృశ్యం

ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి-నెల్లూరు : విభిన్న ప్రతిభావంతులకు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. సోమవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2022-23 సంవత్సరంకు సంబంధించి జారీ చేయబడిన ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన విభిన్న ప్రతి భవంతులకు కలెక్టర్ నియామక పత్రాలను అందజేశారు. అంధులు, బధిరులు, శారీరక వైకల్య విభాగాల్లో లైబ్రరీ అసిస్టెంట్, టెక్నికల్ విభాగం నందు టైపిస్ట్, కామాటి, ఫిట్టర్ కూలి, పీహెచ్ వర్కర్ తదితర ఆరు పోస్టులకు ఎంపికైన దివ్యాంగులకు నియామక పత్రాలు అందజేశారు. ఆ శాఖ సహాయ సంచాలకులు మహమ్మద్ అయూబ్ పాల్గొన్నారు.

భూముల సాగుకు కిట్లు సిద్ధం

ప్రజాశక్తి-నెల్లూరు : ఋతుపవనాల రాక ముందే పొలాన్ని సాగుకు సంసిద్ధం చేసే ప్రక్రియ లో భాగంగా 100 పిఎండిఎస్ కిట్లు తయారు చేసినట్లు ప్రకతి వ్యవసాయ పథకం జిల్లా మేనేజర్ మాలకొండయ్య తెలిపారు.పిఎండిఎస్‌ను జిల్లా లోని దగదర్తి మండలం సున్నం బట్టి లోని కమ్యూనిటీ డెవలప్మెంట్ సెంటర్‌లో 100 కిట్లు సిద్ధం చేశామన్నారు. డి ఎల్ యం టి మునిరత్నం, యం యం టి ఎల్ హరి చందన పాల్గొన్నారు.

రహదారులు నిర్మించండి..

ప్రజాశక్తి-కందుకూరు : నేషనల్ హైవే వారు హైవే నుంచి గ్రామాల్లోకి వెళ్ళే రోడ్లు అన్ని గ్రామాలకు వేశారు గానీ. కొండాపురం, చెర్లోపాలెం గ్రామాలకు వెళ్ళే దారి లో రోడ్ వెయ్యలేదనిసబ్‌కలెక్టర్ శ్రీపూజకి వినతి పత్రం అందజేశారు. .రోడ్డు వెంబడి గోతులు సొరంగాలు ఉన్నాయన్నారు. గ్రామాల్లోకి వెళ్ళే స్కూల్ బస్ లు, మోటార్ సైకిల్ లు స్లిప్ అయ్యి గోతులలో పడిపోతునాయని తెలిపారు సంగా మాధవ యాదవ్,సంగా నరసింహారావు ,మొక్కా మహేష్, నక్కా మురళి,సంగా వాసు, గ్రామ యువకులు పాల్గొన్నారు

సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న దృశ్యం

అంబేద్కర్‌కు నివాళి

ప్రజాశక్తి-కందుకూరు : అంబేద్కర్134వ జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఈనెల 1 నుంచి 13వ తేదీ వరకు జరుగుతున్న నివాళులు అర్పించు కార్యక్రమం ఎఎడి అసోసియేషన్, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ,దమ్మచక్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాలుగేళ్ల నుంచి జరుగుతున్నాయి. అందులో భాగంగా 7వ రోజు సోమవారం దమ్మచక్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు.గాండ్ల హరిప్రసాద్,గేరా చిరంజీవి,గేరా మనోహర్,రేనమాల అయ్యన్న, పొనుగోటి ప్రభాకర్,బోట్లగుంట శ్రీనివాసులు, మెడబలిమి పుష్ప రాజ్,అంబేద్కర్‌కి ఘన నివాళులర్పించారు. జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్ పాల్గొన్నారు.

గిరిజన కాలనీకి నీరందించాలి

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం 36వ వార్డు చెరువు కట్ట గిరిజన కాలనీ ప్రజలు సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ ని కలిసి అర్జీని ఇవ్వడం జరిగింది. మాకు మంచి నీటి సరఫరా చేయాలని కోరారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ చెరువు కట్ట గిరిజన కాలనీలో 100 కుటుంబాలకు పైబడి పేదలు నివాసం ఉంటున్నారని వీరందరూ నిత్యం పాచి పనులు, బేల్దారి పనులు, చేతివృత్తులు చేసుకొని జీవించే నిరుపేదలని ఈ కాలనీకి మునిసిపల్ వాటర్ ఇప్పటి వరకు సరఫరా లేదన్నారు. చేతి పంపులు, నాలుగు – ఐదు రోజులకు ఒకసారి తోలుతున్న ట్యాంకర్లపై ఆధార పడాల్సిన పరిస్థితి ఉందని తాగునీరు లేక సంవత్సరాల తరబడి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ వేసవిని దృష్టిలో ఉంచుకొని పేదలు నివసించే అటువంటి ప్రాంతాలలో తాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు చూడాలన్నారు. నీటి ఇబ్బందులు ఏర్పడితే ఎక్కడికక్కడ ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, మేడ వెంకటేశ్వర్లు మహిళా నాయకులు టి. అరుణ కాలనీప్రజలు పాల్గొన్నారు.

మూడిళ్లల్లో చోరీలు

- ఆందోళనలో ప్రజానీకం

- అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు

ప్రజాశక్తి-కోవూరు

ఆదివారం అర్ధరాత్రి కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీలో మూడిళ్లల్లో చోరీలు జరిగిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల మేరకు.. వాగుమిట్టలోని ధాత్రి హెూమ్స్‌లోని తోటకూర మధుసూదన్‌రావు, రామిరెడ్డి దయాకర్‌రెడ్డి ఇళ్లను దొంగలు టార్గెట్ చేశారు. ఈ రెండిళ్ల వారు హైదరాబాద్‌కు వెళ్లడంతో ఈ గుర్తు తెలియని దొంగలు ఆ ఇంటి తాళాలు పగలగొట్టి బెడ్‌రూమ్‌లోని బీరువాలో ఉన్న వస్తువులను చిందరవందరగా పడవేశారు. తోటకూర మధుసూదన్‌రావు ఇంట్లో కేవలం రూ.15 వేలు మాత్రమే చోరీకి గురి కాగా.. రామిరెడ్డి దయాకర్ రెడ్డి ఇంట్లో చిన్న చిన్న కమ్మలు చోరీకి గురైనట్లు పోలీసులకు బాధ్యులు సమాచారం ఇచ్చారు. అదేవిధంగా ఆదే సమయంలో శాంతినగర్లో నివాసం ఉంటున్న దేవిరెడ్డి సురేష్ రెడ్డి ఇంట్లో కూడా గుర్తు తెలియని దొంగలు పడ్డారు. ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో బెడ్‌రూమ్లోకి ప్రవేశించి బీరువాలో ఉన్న వస్తువులను తీశారే తప్ప లోపల ఉన్న బంగారు వస్తువులు ఒక్కటి కూడా చోరీకి గురి కాక పోవడం గమనార్హం. కేవలం సురేష్‌రెడ్డి పర్సోనూ, కుమారుడి జేబులో ఉన్న రూ.20 వేల నగదు మాత్రం చోరీకి గురైనట్లు ఈ మేరకు బాధితులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. బీరువాలో ఉన్న వివిధ రకాల వస్తువులను తీసుకువచ్చి ఇంటి బయట పడవేశారు. అందులో వెండి డాలర్లు, వెండి లాకెట్ ఉన్నా వాటిని మాత్రం ఈ దొంగలు తీసుకెళ్లకపోవడం గమనార్హం. మొత్తం మీద ఆదివారం జరిగిన ఈ మూడు చోరీలు ప్రజల్లో భయాందోళన కలిగిస్తున్నాయి. ఈ మేరకు సంఘటనా స్థలాన్ని కోవూరు సిఐ సుధాకర్‌రెడ్డి, ట్రైనీ డిఎస్‌పి శివప్రియ, ఎస్ఐ రంగనాథ్ గౌడ్ నిశిత పరిశీలన చేపట్టారు. ఈ నేపథ్యంలో క్లూస్ బృందం కూడా ఈ మూడు ప్రాంతాలకు వచ్చి వేలిముద్రలు సేకరించారు.

పోలీసులకు సమాచారం ఇవ్వండి..

విహారయాత్రలకు గానీ, శుభకార్యాలకు గానీ ఇంటి నుంచి వేరే ప్రాంతాలకు వెళ్లే వారు తప్పనిసరిగా సమీపంలో ఉన్న పోలీస్‌స్టేషన్‌కు తప్పక సమాచారం ఇవ్వాలని సంఘటనా స్థలాన్ని పరిశీలించిన కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా వారి మొబైల్లో ఎల్ హెచ్ యమ్ ఎస్ యాపును డౌన్లోడ్ చేసుకోవడం వల్ల వారింటిపై ప్రత్యేకమైన నిఘా కూడా ఉంటుందన్నారు. ప్రస్తుతం సాంకేతికత మరింత పెరిగిన నేపథ్యంలో ప్రజలు ఇటువంటి సౌకర్యాలను పూర్తిగా అవగాహన చేసుకుని దొంగతనాల నియంత్రణకు సహకరించాలన్నారు.

తల్లిదండ్రులకు బాలిక అప్పగింత

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : కిడ్నాప్ గురైన మండలంలోని రాజవోలు గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థినిని పోలీసులు పట్టుకుని సోమవారం తల్లిదండ్రులకు అప్పగించారు. 40 రోజుల క్రితం జరిగిన ఘటనపై ఫిర్యాదు చేయగా, ఎఎస్‌పేట పోలీసులు స్పందించడం లేదంటూ గత శనివారం విద్యార్థిని కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు డిఎస్‌పి కార్యాలయం వద్దకు రాగా వెంటనే స్పందించిన ఆత్మకూరు సిఐ జి.గంగాధర్ కేసు వివరాలు తెలుసుకొని అమ్మాయి ఆచూకీ కనుగొంటానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చి ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక బృందంతో గాలింపు చేపట్టి 24 గంటల్లోనే ఆ అమ్మాయి ఆచూకీ కలుగుని వారి కుటుంబ సభ్యులకు అమ్మాయిని అప్పగించారు. అమ్మాయి ఆచూకీ కనుగొని మీకు అప్పజెప్పుతానని మాట ఇచ్చిన 24 గంటల్లోనే సిఐ గంగాధర్ మాట నిలుపుకోవడంతో బాలిక కుటుంబ సభ్యులు బంధుమిత్రులు సిఐకు ధన్యవాదాలు తెలియజేశారు. నూతన టెక్నాలజీతో హైదరాబాద్ నగరంలో వీరు ఉన్న సమాచారాన్ని తెలుసుకున్న సిఐ గంగాధర్ గాలింపు చేపట్టిన ప్రత్యేక బృందంతో ఆ అమ్మాయిని తీసుకొని వెళ్లిన అబ్బాయిని అక్కడి నుండి ఆత్మకూరు స్టేషన్‌కు తీసుకొని వచ్చి వివరాలు నమోదు చేసుకున్నారు. తహశీల్దార్ ఎదుట వీరిని ప్రవేశపెట్టి వారి అనుమతితో అమ్మాయిని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు : ప్రస్తుతం ఈ వేసవిలో విపరీతమైన ఎండగాలులు వీస్తున్న నేపథ్యంలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గంగాధర్ తెలిపారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా దగ్గీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారు క్రమం తప్పకుండా మందులు తీసుకోవటమే కాకుండా వైద్యులు సూచనల మేరకు పౌష్టికాహారాన్ని సమపాళ్లలో తీసుకోవాలన్నారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన

ప్రజాశక్తి బిట్రగుంట : విజయవాడ డివిజన్ పరిధిలోని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బిట్రగుంట బ్రాంచ్ చైర్మన్ మద్దిబోయిన వెంకట శేఖర్, సెక్రటరీ సిహెచ్. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రైల్వే రన్నింగ్ కార్మికుల సమస్యలపై బిట్రగుంట రైల్వే లాబీ దగ్గర సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బిట్రగుంట బ్రాంచ్ చైర్మన్ మద్దిబోయిన వెంకట శేఖర్ మాట్లాడుతూ అన్ని లోకోస్ లోని కెమెరాలను తీసివేయాలని, ఫాగ్ డివైస్‌ను లోకో ఫిట్ చేయాలని, రన్నింగ్ అలవెన్సును సవరణ చేయాలని, డిఎ ప్రకారం పెరిగిన మైలేజ్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమానికి సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్ బిట్రగుంట బ్రాంచ్ వైస్ చైర్మన్ పివిఆర్ బాబు, ఆర్.వి.నరసయ్య, రవి, రాజేష్, కాలేషా, సురేష్, రైల్వే కార్మికులు, యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామంలో ఉన్న రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఫస్ట్ బిటెక్ చదువుతున్న ఎం.బిందుశ్రీ అండర్ –20 రెజ్లింగ్ పోటీలకు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.వి.ఎన్. రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బిందుశ్రీని ప్రిన్సిపల్‌తో పాటు హెచ్ అండ్ ఎస్, హెచ్, ఒ, డి డాక్టర్ లక్ష్మి ఫిజికల్ డైరెక్టర్ ఎ .కిరణ్ కుమార్, అధ్యాపకులు తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలుపుతూ రాబోవు జాతీయ స్థాయి పోటీలలో ప్రథమ స్థానం సాధించాలని ఆశీర్వదించారు.

ఆరోగ్య సిబ్బంది ర్యాలీ

ప్రజాశక్తి-సీతారామపురం : ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆరోగ్య కరమైన ప్రారంభం ఆశాజనక భవిష్యత్తు అనే పిహెచ్‌సి నుండి నినాదంతో ర్యాలీని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎ.స్వప్న ఏర్పాటు చేశారు. ఏ తల్లి జన్మనిస్తూ మరణించకూడదని, ఏ బిడ్డ జన్మిస్తూ మరణించకూడదన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించి జీవించాలన్నారు. ఎఎన్ఎంలు, ఎంపిహెచ్ఎల్, ఎంఎల్‌హెచ్‌పిఎస్, హెల్త్ సూపర్వైజర్లు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి ఎంపిడిఒ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేట ఇన్‌ఛార్జి ఎంపిడిఒగా జివిఎస్‌వి ప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న రెగ్యులర్ ఎంపిడిఒ ప్రసన్న కుమారి సెలవుపై వెళ్లినందున సంగం ఇఒపిఆర్‌డిగా పని చేస్తున్న జివిఎస్‌వి ప్రసాద్ ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒగా నియమించారు. ఈ సందర్భంగా వారిని కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు.

ఆర్‌టిసిలో చలివేంద్రం

ప్రజాశక్తి-కావలి : వేసవికాలంలో వడదెబ్బ తగులకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక ఆర్‌టిసి బస్టాండ్‌లో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో, ఆద్విక ఫౌండేషన్ వారి సహకారంతో మంచినీటి చలివేంద్రంను ప్రముఖ వస్త్రవ్యాపారవేత్త మద్దుల నరసింహారావు ప్రారంభించారు. డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) యం కల్పన, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ కె హరినారాయణ, కోశాధికారి అరికట్ల మధుసూదన రావు, పాలకమండలి సభ్యులు జెనిగర్ల మనోహర్, ఆద్విక్‌ఫౌండేషన్ అధ్యక్షులు బెజవాడ ప్రసన్నకుమార్, పి వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయం

ఆత్మకూరులో మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మహిళల ఆర్థిక స్వావలంభనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఆత్మకూరులో పురపాలక సంఘంలో కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. పురపాలక సంఘంలో కుట్టు శిక్షణ కోసం ఆన్‌లైన్‌లో 247 దరఖాస్తులు అందాయని, పురపాలక సంఘ పరిధిలో ముందుగా 95 మందిని ఎంపిక చేశామన్నారు. మరో152 మందికి త్వరలో కుట్టు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తామని, అందరికీ మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చి ఉచితంగా మిషన్లు అందజేస్తామన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన రావాలని స్వయం ఉపాధి కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 1297 మందికి శిక్షణ ఇచ్చి మిషన్లు అందజేస్తామని తెలిపారు. జిల్లాలో మొత్తం 47 కుట్టు శిక్షణ కేంద్రాలలో 4967 మందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో శిక్షణ, మిషన్ల కోసం 10 కోట్ల 82 లక్షల 70 వేలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. రాష్ట్రంలో దీపం–2 పథకం కింద నాలుగు లక్షల 43 వేల 634 మందికి గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని, ఆత్మకూరు నియోజకవర్గంలో సుమారు 30 వేల మందికి రెండు కోట్ల 37 లక్షల 80 వేలతో ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 68 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు 4 వేలు,6 వేలు, 10 వేలు,15 వేల చొప్పున కూటమి ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఆత్మకూరులో రాబోయే రెండు మూడు మాసాలలో 56 కోట్లతో తాగునీరు, రోడ్లు, డ్రెయిన్లు, విద్యుత్తు ,తదితర వాటికి ఖర్చు చేయనున్నామని తెలిపారు. ఆత్మకూరు జిల్లా వైద్యశాలను 300 పడకల ఆసుపత్రికి అభివృద్ధి చేస్తామన్నారు. సూర్యఘర్ పథకం ఎస్‌సి, ఎస్‌టిలకు ఉచితంగా, కింద బిసిలకు 70శాతం రాయితీ, ఓసీలకు 50శాతం రాయితీ ఇస్తున్నామన్నారు. 6:5 కోట్లతో ఆత్మకూరు బైపాస్ రోడ్డు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఆంజనేయ స్వామి విగ్రహం నుండి రవితేజ వరకు రోడ్, డివైడర్ రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణాలలో పేదలకు రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణానికి రెండున్నర లక్షలు అందజేస్తామని తెలిపారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున మహిళా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నది కూటమి ప్రభుత్వం అని తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో బి.పావని, ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి, టిడిపి అధ్యక్ష కార్యదర్శులు సుంకర పెంచలయ్య చౌదరి, కేత విజయభాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రంలో బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సోమవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధి కల్పనే లక్ష్యంగా ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాలను ప్రారంభిస్తున్నామన్నారు. బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో టైలరింగ్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి ఆర్థికంగా వెనుకబడిన బిసిలు, ఎసిలకు చెందిన మహిళలందరికీ ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇచ్చి మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తామన్నారు. ఆత్మకూరు

మర్రిపాడులో...

నియోజకవర్గంలో ఏడు కుట్టు శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి, 90 రోజులపాటు శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు టైలరింగ్ శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టు మిషన్ అందిస్తాం. 249మంది ఆన్లైన్‌లో నమోదు చేయగా 82మందికి మొదటి విడతగా అవకాశం కల్పించామని, అందరికీ తప్పకుండా అవకాశం కల్పిస్తామన్నారు. ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే లక్ష్యంగా ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మెట్ట ప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఐదేళ్లలో సోమశిల హై లెవల్ కెనాల్ పనులు పూర్తి చేసి ప్రతి గ్రామానికి, ప్రతి ఎకరాకు తాగు, సాగు నీరందిస్తామని తెలిపారు. మొదటి ఫేజ్ పనులు చేయకుండా రెండవ ఫేజ్ అంటూ కాంట్రాక్టర్ల కోసం గత ప్రభుత్వం పనులు మొదలు పెట్టిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుట్టం బ్రహ్మానంద రెడ్డి, ఆత్మకూరు ఆర్‌డిఒ పావని, మండలాధ్యక్షులు జనార్ధన్ నాయుడు, మాజీ మండలాధ్యక్షులు నారాయణ, నాయకులు గంగినేని శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్ బీబీ జాన్, ముప్పాళ్ళ రాజా, జనసేన మండల అధ్యక్షులు ఓరుగంటి ప్రమీల, బీజేపీ నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ మల్లికార్జున్ రెడ్డి ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ అనిల్‌కుమార్, ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

బలవంతపు భూసేకరణ ఆపాలి

- వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

ప్రజాశక్తి-కావలి

కావలి మండలం ఆనెమడుగు గ్రామంలో బిపిసిఎల్ కంపెనీకి భూములు అప్పగించడానికి ప్రభుత్వం చేస్తున్న బలవంతపు భూసేకరణ ఆపాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆనెమడుగు గ్రామ రైతులు కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య మాట్లాడుతూ పచ్చని పైరులతో సస్యశ్యామలంగా మూడు పంటలు పండే ఆనిమడుగు గ్రామ భూములను బడా పెట్టుబడి దారులకు పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టడానికి ప్రభుత్వం పూనుకున్నదని విమర్శించారు. ఆనెమడుగు పంచాయతీలో ఉన్న గ్రామాలను నాశనం చేయడానికి కంకణం కట్టుకున్నదని దుయ్యబట్టారు. ఈ రకంగా భూమినే నమ్ముకుని ఉన్న ఆ గ్రామ రైతులను, వ్యవసాయ కార్మికులను, చేతివృత్తిదారులు, గీత కార్మికులు కడుపు కొట్టి పారిశ్రామికవేత్తల జేబులు నింపడానికి కంకణం కట్టుకున్నదన్నారు. ఈ రకంగా రైతుల భూముల ఇవ్వము.. అని గగ్గోలు పెడుతుంటే అవి ఏమి పట్టించుకోకుండా భూముల లాక్కోవడానికి ప్రయత్నిస్తుందని తెలిపారు. ఈ ప్రయత్నాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వ్యకాసం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, గ్రామాల రైతులు జయ రామిరెడ్డి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

సౌరశక్తి విద్యుత్‌తో మేలు..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

సోలార్ పవర్‌తో పర్యావరణానికి మేలు జరుగుతుందని ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కుడితిపాలెంలో సబ్ స్టేషన్ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గానికి రెండు సబ్‌స్టేషన్లు రావడం సంతోషంగా ఉందన్నారు. టిడిపి ప్రభుత్వం అంటే మాటల చెప్పి వదిలేసే ప్రభుత్వం కాదని చేతుల్లో పనిచేసి చూపించే ప్రభుత్వమన్నారు. ఈ సబ్ స్టేషన్ రావడానికి దువ్వూరు కళ్యాణ్ కుమార్ రెడ్డి కృషి ఎనలేనిదని కొనియాడారు. సబ్ స్టేషన్ వచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఏదైతే మేలు జరిగిందో దాని మీదే ప్రభుత్వం దృష్టి పెట్టి ప్రజలకు మేలు జరిగేలా చేస్తుందని తెలిపారు. ప్రతిఒక్కరూ సోలార్ పవర్ ఉపయోగించుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సోలార్ పవర్ ఎక్విప్‌మెంట్‌కు సబ్సిడీ ఇస్తుందన్నారు. ఎస్‌సి ఎస్‌టిలకు పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని మున్ముందు జరుగుతాయని హామీ ఇచ్చారు. అనంతరం వైసిపి ప్రభుత్వంలో మొదలుపెట్టిన ముదివర్తి – ముదివర్తిపాలెం కాజ్వే పనులు ఆగిపోవడంతో వాటిని పరిశీలించారు. అనేక గ్రామాలకు ఉపయోగకరమైన కాజ్వే నిర్మాణం తొందరగా పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని, తొందరలోనే కాజ్వే కల నెరవరుతోందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, పార్లమెంటరీ కార్యనిర్వాహణ కార్యదర్శి చెంచు కిషోర్ యాదవ్, జనసేన నాయకులు గుడిహరి, మైనార్టీ నేత ఇంతియాజ్, దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కుడితిపాలెం టిడిపి నాయకులు దొడ్ల మల్లికార్జున్, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ ఆవరణంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎరువులు, పురుగు మందులు, విత్తనాల డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండాకాలంలో ప్రజలకు దాహార్తి తీర్చేందుకు వ్యవసాయ శాఖ సూచనలతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. ఎండాకాలం ముగిసే వరకు ప్రజలకు మజ్జిగ మంచినీరు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎడిఎ దేవసేనమ్మ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుముల సుధాకర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డికి సన్మానం

ప్రజాశక్తి-విడవలూరు

తమకు అండగా ఉండి ఆదుకుందని, కోవూరు ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డిని విడవలూరు మండల రైతులు సోమవారం సన్మానించి తమ అభిమానం చాటుకున్నారు. ఎన్నికలప్పుడు అన్నదాతలను ఆదుకుంటామని చెప్పిన హామీ ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డి నిలబెట్టుకున్నారని రైతులు తెలిపారు. గతంలో లారీల కొరత, ఖాళీ గోనె సంచులు దొరకక అన్నదాతలు అల్లాడే వారని ఎంఎల్‌శ్రీ ప్రశాంతి రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ సంవత్సరం ఎలాంటి యిబ్బందులు రాలేదన్నారు. ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డి ఆకస్మిక తనిఖీ చేసి క్షేత్రస్థాయి పరిస్థితి వివరించాక అధికారుల తీరులో మార్పు వచ్చిందన్నారు. విడవలూరు మండలంలో 11 వేల 244 టన్నులు ధాన్య సేకరణ గతంలో ఎన్నడూ జరగలేదని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాతూరు శ్రీనివాసులు రెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, గునపాటి వరదా రెడ్డి, కొప్పర్తి హరనాథ్, చంద్రమోహన్, అలగానిపాడు సర్పంచ్ శీనయ్య, చరణ్, పోలిరెడ్డి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళితుడి గుడిసె కూల్చివేత..

- ఖండించిన వ్యకాసం, సిఐటియు

ప్రజాశక్తి-తోటపల్లి గూడూరు

60యేళ్లుగా నివాసముంటున్న దళిత వర్గానికి చెందిన వ్యక్తి గుడిసెను కూలదోయడం అన్యాయమని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పేడూరు గ్రామం కృష్ణారెడ్డిపాలెంలో గత 60యేళ్లుగా గుడిసె వేసుకొని జీవిస్తున్న దళితుడైన దామవరపు ఏసుదాసు అలియాస్ చిన్నబ్బాయ గుడిసెను ఆర్ అండ్ బి భూమిలో ఉన్నదని కూల్చివేసిన అంశంపై వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య మాట్లాడుతూ గత 60యేళ్లుగా రోడ్డు పక్కన రోడ్డుకి ఇరవై అడుగుల దూరంలో గుడిసె వేసుకొని బంకు పెట్టుకొని జీవిస్తున్న చిన్నబయ గుడిసెను ఆర్ అండ్ బి అధికారులు రెవెన్యూ అధికారులు పంచాయతీ అధికారులు ఆ గ్రామానికి చెందిన పెత్తందారైనా షేక్ అమీర్ భాషా మాటలు నమ్మి కూల్చివేయడం దుర్మార్గమని వాస్తవంగా ఆర్ అండ్ బి స్థలాన్ని ఆక్రమించింది ఆ గ్రామానికి చెందిన

మాట్లాడుతున్న నాయకులు

అమీర్‌భాషా అని గుడిసె వెనుక ఉన్న అతని భూమిలో చేపలుగుంట వేసుకొని అతని చేపలగుంటకు గుడిసె అడ్డంగా ఉందని ఎలాగైనా దాని తొలగించాలని కుటబన్నీ అధికారులతో కుమ్మక్కై అర్ధరాత్రి పూట ఎలాంటి సమాచారం లేకుండా జెసిబిలతో గుడిసెలు కూలదోయడం బాధాకరమన్నారు. అడ్డు వచ్చిన మహిళల పైన దాడి చేయడం దుర్మార్గమని వెంటనే దళితుల పైన దాడి చేసిన అమీర్ భాషా షరీఫ్‌ను అరెస్టు చేయాలని యథాప్రకారంగా చిన్నబ్బాయ నివాసమున్న గుడిసెను మళ్లీ నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, సిఐటియు నాయకులు మారుబోయిన రాజా, తదితరులు పాల్గొన్నారు.

విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-అనంతసాగరం

గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విఆర్‌ఎల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడుతూ విఆర్‌ఎలు గ్రామాల్లో రెవెన్యూకు సంబంధించిన అనేక విషయాల్లో మండల రెవెన్యూ అధికారులకు, గ్రామాల ప్రజలకు తమ సహాయసహకారాలు అందిస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకూ వారికి కనీసం వేతనం లేకుండా తక్కువ వేతనాలతో పని చేస్తున్నారన్నారు. వారికి పే స్కేల్ ద్వారా జీతాలు చెల్లించాలని అలాగే డిఎను కూడా జీతంలో కలిపి ఇవ్వాలన్నారు. అలాగే అనేక సంవత్సరాలుగా విఆర్‌ఎలుగా పని చేస్తూ అర్హులైన వారందరికీ ప్రమోషన్‌లు ఇవ్వాలన్నారు. అనేకమంది నామినీలుగా పనిచేస్తున్నారని వారిని విఆర్‌ఎలుగా గుర్తించాలన్నారు. డిమాండ్స్ సాధన కోసం దశలవారీగా విఆర్‌ఎలు పోరాటాలకు నిర్వహిస్తారని తెలిపారు. ఏప్రిల్ 6, 7 తేదీల్లో తహశీల్దార్‌కు, ఏప్రిల్ 8, 9 తేదీలలో ఆర్‌డిఒకు, ఏప్రిల్ 10, 11, 12 తేదీల్లో మంత్రులు, ఎంఎల్‌ఎలు, ఇతర ప్రతినిధులకు, ఏప్రిల్ 14న – అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహాలకు పూలమాలలు వేసి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 15, 16, 17 తేదీలో కలెక్టర్లకు రాయబారాలు, 28, 29 తేదీలో కలెక్టరేట్ వద్ద రిలే నిరాహారదీక్షలు, 30న కలెక్టర్‌కు సామూహిక రాయబారం కార్యక్రమం నిర్వహించి మే 13, 14 తేదీలో రాష్ట్ర రాజధానిలో దీక్షలు జరుగుతాయన్నారు. ఈ మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించకుండా ఉంటే జూన్ 2వ వారంలో కలిసి వచ్చే సంఘాలతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తారన్నారు. కార్యక్రమంలో విఆర్‌ఎల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బండి రామయ్య, ఎస్‌కె మొహిద్దీన్, ఉదయగిరి మాల్యాద్రి, విఆర్‌ఎలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం విశ్వనాథరావుపేటకు చెందిన కొండూరు శ్రీహరి బాబు ఇల్లు వాడుకలో లేకపోయినా మార్చి రూ.678 అధిక కరెంటు బిల్లుపై ప్రజాశక్తిలో ప్రచురించిన వార్తకు స్పందించిన విద్యుత్ అధికారులు బాధితులు కె.శ్రీహరి ఇంటికి వెళ్లి మీటర్ పరీక్షించారని రైతు కొండూరు శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఎఇ జడ రాయ మాట్లాడుతూ కొండూరు శ్రీహరి మీటర్ను విద్యుత్ లైన్‌ను పంపించి విద్యుత్ లైన్ ను డిస్కనెక్ట్ చేసి మీటరును పర్యవేక్షణలో ఉంచామని, ఇంటిలో విద్యుత్ వైరింగ్ సమస్య ఇంటికి సంబంధించిన ఎర్త్ సమస్య అన్న దానిపై ఎలక్ట్రికల్ లైన్మెన్ పరీక్షిస్తున్నారని, మీటరును పరీక్షించి సమస్యను తెలుపుతామన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు పంచాయతీ కుమ్మరి వీధికి చెందిన దుగ్గిరాల రోస్ మేరీ తన ఇంటికి ఇంటి పన్ను రూ.12వేలు కట్టాలని బోగోలు పంచాయతీ కార్యదర్శి అనడంతో రూ.10వేలు పంచాయతీ కార్యదర్శికి చేతికి ఇచ్చి రూ.2వేలను ఫోన్ పే ద్వారా చెల్లించామని తెలిపారు. కానీ పంచాయతీ కార్యదర్శి రూ.1423 ఇంటి పన్ను రసీదు ఇచ్చారని, రసీదుపై అధికారిని ప్రశ్నిస్తే సమాధానం కూడా చెప్పకుండా వెళ్ళిపోయాడని తెలిపారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని, బోగోలు మండలంలో ఉన్నత అధికారి ప్రమేయంతోనే ఇవన్నీ జరుగుతున్నాయని బోగోలు మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారని, జిల్లా ఉన్నత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కావలి

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమవారం "ఉచిత మెడికల్ క్యాంపు" నిర్వహించారు. అపోలో హాస్పిటల్ డాక్టర్లు గుండె, మూత్ర పిండ,జీర్ణకోశ సంబంధిత డాక్టర్లు షర్మిలి నౌషీన్, మస్తాన్ వలి, సతీష్ పగడాల పరీక్షలు జరిపారు. డాక్టర్ ప్రభాకరనాయుడు సమన్వయంతో క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఆకుల రమణయ్య,సహాధ్యక్షుడు రవికుమార్, కార్యదర్శి జలజనాభయ్య, ట్రెజరర్ యేపూరువెంకయ్య, వై.వి.నాగేశ్వరావు తదితర కార్యవర్గ సభ్యులు సేవలందించారు.

కౌన్సిల్ సమావేశంలో రసాభాస..

- వాకౌట్ చేసిన వైసిపి కౌన్సిలర్లు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ సాధారణ కౌన్సిలర్ల సమావేశం రసాభాసగా మారింది. బుచ్చిరెడ్డిపాలెంలోని నగర పంచాయతీ కార్యాలయంలో సోమవారం జరిగిన సాధారణ సమావేశం సభ్యుల వాదోపవాదాల మధ్య గందరగోళంగా జరిగింది. బుచ్చిరెడ్డిపాలెం నగర్ పంచాయతీకి నుడా నుంచి అభివృద్ధి కోసం కోటి రూపాయలు మంజూరు కాగా అలాగే సాధారణ నిధులు మరో కోటి రూపాయలు మంజూరయ్యాయి. నుడా నిధులు బుచ్చిరెడ్డిపాలెంలోని వివిధ వార్డులలో అభివృద్ధి పనులు చేసేందుకు నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ కేటాయించింది. అయితే నగర పంచాయతీ పరిధిలో ఉన్న 5 మంది వైసిపి కౌన్సిలర్లకు నుడా నిధులను అభివృద్ధి పనులకు కేటాయించలేదన్నారు. పట్టణంలోని అన్ని వార్డులకు నిధులను సమానంగా కేటాయించాలని అభివృద్ధి పనులలో వివక్ష చూపవద్దని వైసిపి ఫ్లోర్ లీడర్ షేక్.షాహుల్, డిమాండ్ చేశారు. కేవలం తెదేపా సభ్యులే ప్రావినిధ్యం వహిస్తున్న వార్డులకు మాత్రమే నూడా నిధులలో పనులు కేటాయించడంపై తీవ్ర అభ్యంతరం తెలిపారు. చైర్మన్ ఏకపక్ష ధోరణి వీడాలని ఒక దశలో వైకాపా కౌన్సిలరేనని బిట్రగుంట ప్రమీలమ్మ, చైర్ పర్సన్ మోర్ల సుప్రజపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి సభ్యులు వాకౌట్ చేస్తున్నామంటూ సభ నుంచి వెళ్లిపోయారు. నగర పంచాయతీలో ఎంతమంది సిబ్బంది విధులు చేస్తున్నారు వారి నియామకానికి అర్హతల ప్రామాణిక వివరాలను తెలియ జేయాలని 3వ వార్డు కౌన్సిలర్ అందే ప్రత్యూష కమిషనర్ బాలకృష్ణను ప్రశ్నించారు. తమ వార్డులో తమకు తెలియకుండా పనులు చేపట్టడంపై కమిషనర్‌పై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన 38 అభివృద్ధి పనులకు గానూ కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో వైస్ కౌన్సిలర్లు శివకుమార్ రెడ్డి, నస్రిన్ కౌన్సిలర్లు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశం నిర్వహిస్తున్న చైర్‌పర్సన్ సుప్రజ

ట్రాక్టర్ ట్రక్కులు స్వాధీనం

ప్రజాశక్తి-బిట్రగుంట

ఇటీవల చోరీకి గురైన ట్రాక్టర్ రెండు ట్రక్కులను బోగోలు మండలంలోని ఎపి కండ్రికకు చెందిన షేక్.షరీఫ్ వద్ద ఉన్నట్లుగా సమాచారం అందడంతో సోమవారం బిట్రగుంట ఎస్ఐ బొజ్జ నాయక్ తన సిబ్బందితో ఎస్.కె.షరీఫ్ ఇంటి వద్దకు వెళ్లి ట్రాక్టర్ రెండు ట్రక్కులను చోరీకి ఉపయోగించిన ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్టు చేసి కావలి కోర్టు హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ బొజ్జ నాయక్ మాట్లాడుతూ డిఎస్‌పి ఆదేశాల మేరకు సిఐ పాపారావు పర్యవేక్షణలో పోలీసు సిబ్బందితో నిందితులను అరెస్ట్ చేశామని తెలిపారు. ఆయనతో హెడ్ కానిస్టేబుల్ విజయ్ ప్రసాద్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

అర్జీలు స్వీకరణ

అర్జీలు ఇస్తున్న బాధితులు

ప్రజాశక్తి - ఉదయగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా విజ్ఞప్తుల దినోత్సవంలో సోమవారం మూడు అర్జీలను స్వీకరించినట్లు తహశీల్దార్ ఎం.సుభద్ర తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆమె ప్రజల సమస్యల విజ్ఞప్తులను స్వీకరించి మాట్లాడుతూ వివిధ పంచాయతీల నుండి సమస్యలపై ప్రజల నుండి భూమి కోసం, విద్యుత్ సమస్యపై అర్జీలను సేకరించినట్లు ఆమె తెలిపి వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆయా శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ ప్రజా విజ్ఞప్తుల దినోత్సవం సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాలలో తలెత్తే ప్రతి సమస్యను సంబంధిత అధికారులకు అందజేసి వెంటనే పరిష్కరించుకునేలా ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ అప్పాజీ, ఎస్‌డబ్ల్యూఒ ఆదిలక్ష్మి, ఉపాధి హామీ ఎపిఒ శ్రీనివాసులు, వెలుగు ఎపిఎం ఖాజా రంతుల్లా, హౌసింగ్ ఎఇ రామకృష్ణారావు, ఇరిగేషన్ ఎఇ వేణు, వ్యవసాయ శాఖ ఎఇ ఆంజనేయ నాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ జగన్నాథం, హార్టికల్చర్ అధికారిణి జయశ్రీ, తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను తెలియజేయండి..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

నగర పంచాయతీలోని ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రజా ప్రతినిధులకు సూచించారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలో వైస్ చైర్మన్లు ఎరటపల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ నస్రిన్ ఖాన్‌ల ప్రమాణ స్వీకారం చైర్ పర్సన్ మోర్ల సుప్రజా అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా సోమవారం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక నగర పంచాయతీలో ఏ వార్డులోనైనా ప్రజలకు ఎటువంటి సమస్యలు ఎదురైనా, అభివృద్ధి పనులు కావాలని వారు అడిగిన వెంటనే ప్రజా ప్రతినిధులు, అధికారులు తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలు ఎన్నుకుంటేనే.. నాయకులు అయ్యామని, అటువంటి వారికి

సేవ చేయడం బాధ్యతగా భావించాలని తెలియజేశారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేసిన వైస్ చైర్మన్‌లను ఆమె అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని వారికి సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ బాలకృష్ణ, అన్ని వార్డుల కౌన్సిలర్లు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులున్నారు.

CHANGE OF NAME

I, GUNDEMEDA SESHAGIRI (Old Name), Residing at D.No.1-260, Masid Street, Brahmadevam, MuthuKur Mandal, SPSR Nellore Dt, AP. here by declare that I have changed my name as

GUNDEMEDA SESHAGIRIRAO

(New Name)

S/o.GUNDEMEDA HANUMANTHARAO.

I declare that both names are one and the same person.